# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ సయ్యద్ పర్వేజ్
5-39/2, బజారు వీధి
కార్వేటినగరం- 517 582
చిత్తూరు జిల్లా
ఫోన్ నెం. 9441730925

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 9 /డి.నెం. 65 / 24, తేది. 17 -01-2024

ఆర్యా,

**విషయము** : 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ సయ్యద్ పర్వేజ్, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక** : శ్రీ సయ్యద్ పర్వేజ్, చిత్తూరు జిల్లా వారి లేఖ తేది. 03-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ సయ్యద్ పర్వేజ్, చిత్తూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

సర్,

1) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి " విద్యుత్ రిటైల్ అమ్మకాలు టారిఫ్ ఉతర్వు" పేరిట ప్రతి సంవత్సరమూ సవివరంగా సుమారు 300 పేజీల పుస్తకం ప్రచురించి వినియోగదారుల అభ్యంతరాలు / సలహాలు చెప్పిన వారికి చాలా గౌరవంగా పుస్తక ప్రచురణలు పంపుతుండేవారు. గత కొన్ని సంవత్సరాలుగా అయితే 2021, 2022, 2023 సంవత్సరాలకు గానూ అలాంటి సమగ్ర సవివరమైన పుస్తకం అందుబాటులో రాలేదు. వినియోగదారుల ప్రశ్నలు మండలి జవాబులు, అభిప్రాయాలు చాల చక్కగా పదే పదే చదువుకొని కంపెనీ భవిష్యత్ కార్యక్రమాలపై ఆలోచించడానికి మంచి అవకాశంగా మేము దానిని స్వాగతిస్తుండేవారము.

అలాంటి "పుస్తకం" ప్రచురణచేయక, వినియోగదారులకు అందచేయక పోవడం వలన విస్తృత వినియోగదారుల అలోచన్లు, అవగాహన మేము తెలుసుకోలేకపోతున్నాము. " ఆన్లైన్"లో ఉంది, వెబ్సైట్లో వుంది అంటే సరిపోదు. అందరికీ

ఆసౌలభ్యం అందుబాటులో లేకపోవచ్చు. కనుక తప్పనిసరిగా పుస్తకములను ప్రచురించి అవగాహన కొరకు అందుబాటులో తేగలరని కోరుతున్నాము.

జ) గౌరవ కమీషన్ పరిధిలోని అంశము.

2) ప్రభుత్వాలు " బడుగువారి జీవన ప్రమాణస్థాయి పెరిగి వారు కూడా కొనుగోలు శక్తి పెరిగి ఆనందంగా జీవించాలని" కోరుతుంటాయి. W.H లాంటి అంతర్జాతీయ సంస్థలు కూడా " ఆనందసూచీ" ఆధారంగా ప్రభుత్వాల తీరును అంచనా వేయడం జరుగుతున్నది. ప్రజలందరూ చక్కగా, ఎక్కువగా విద్యుత్ పరికరాలు అనగా A.C., ఫ్రిజ్, మిక్సీ, వాషింగ్ మిషన్, ఓవన్ లాంటివి కలిగియుండడం నాగరికత పెరిగింది అనే భావించవచ్చు.

అయితే తద్విరుద్ధంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యుత్‌ను ఎక్కువగా వినియోగించనివ్వకుండా 0-30 యూనిట్ల వరకు స్లాబ్, తర్వాత

స్లాబ్‌లు పెట్టడం దారుణం

మీరు 0-100 యూనిట్లవరకు

101 నుండి 200 యూనిట్లవరకు

201 నుండి 300 యూనిట్ల వరకు ఇంకా కనీసం 100 యూనిట్లకు టారిఫ్ స్లాబ్ పెట్టడం సమంజసంగా వుంటుంది గానీ పేదవాడు 30 యూనిట్లు కంటే ఎక్కువ వాడకూడదని ఇలా స్లాబ్‌లు చేయడం ధర్మం కాదు, న్యాయం కాదు, సమంజసం కాదు. కనుక 0 to100, 101to200, 201to 300 యూనిట్లుగా బిల్లులు స్లాబ్ పెడితే చాలా చాలా బాగుంటుంది.

గృహ విద్యుత్ వినియోగదారులకు ఇలాంటి సౌలభ్యం కల్పించాలని కోరుతున్నాను.

జ) 0-30 యూనిట్‌ల వరకు ఉన్న స్లాబ్ బిపిఎల్ వర్గమును దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదించడమైనది. గృహకేటగిరీకి కాస్ట్ ఆఫ్ సర్వీసు రూ॥ 8.29 / యూనిట్ కాగా బిల్లింగ్ రేటు రూ॥ 5.07 / యూనిట్. అందువలన 0-100 యూనిట్‌లు, 101-200 యూనిట్‌లు, 201-300 యూనిట్‌ల వరకు స్లాబ్‌లు పెట్టవలెనను అభ్యంతరదారు సలహా సమర్థనీయం కాదు.

3) విద్యుచ్ఛక్తి చట్టము 2003 లోని సెక్షన్ 56 (2) ప్రకారము " రెండేళ్ల తరువాత పాత బిల్లులు ఇవ్వకూడదు" ఇలా చట్టంలో ఉన్నప్పుడు 2014 నుండి 2019 వరకు వినియోగించబడి, దానికి బిల్లులు కూడా చెల్లించివేసి యునప్పుడు ట్రూ అప్ (True-up) చార్జీలు వేయుట దారుణం. చట్టంను అతిక్రమించినట్లు భావించాలి ఈవిషయాన్ని. కానీ మీరు తిమ్మిని బమ్మిని చేసి మీరు పేర్కొన్న చట్టాల నుండి లొసుగులు తీసి True-up చార్జీలు విధించి వినియోగదారులను ఇబ్బంది పెట్టడం,

వారి నుండి మరలా బిల్లులు వసూలు చేయడం ఘోరమైన తప్పు. కనుక వెంటనే ట్రూ అప్ (True-up) చార్జీలు నిషేదించండి. ఎప్పుడో జరిగిన విషయాల మీద అప్పుడున్న అధికారుల మీద చర్యలు తీసుకొని వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలే తప్ప సామాన్య ప్రజానీకం, వినియోగదారుల మీద మీ ప్రతాపం చూపడం భావ్యం కాదు.

జ) ఆ॥సం॥ 2014-15 నుండి 2018-19 వరకు ఉన్న పంపిణీ ఖర్చులోని వ్యత్యాసమును రెగ్యులేషన్ సంఖ్య 4/2005 ప్రకారము గౌరవ కమీషన్ వారి ఉత్తర్వులను అనుసరించి విధించడం జరుగుచున్నది. కనుక ట్రూఅఫ్ చార్జీలు నిషేధించడం సహా ఇతర అభ్యంతరదారు వాదనలు సమర్ధనీయం కాదు.

4) నాణ్యమైన విద్యుత్ పేరిట మీరు సరఫరా చేసే విద్యుత్ వలన ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు, టి.వి.లు, మిక్సీలు, లాప్‌టాప్‌లు, కంప్యూటర్‌లు పాడుకాకూడదు, మీ సరఫరా లోపం వలన పాడైనచో దానికి మీరే జవాబుదారి అయితే రీప్లేస్‌మెంటు అనగా కొత్తవి తీసి "కొనుగోలు" చేసి ఇవ్వాలి అనే చట్టం చేయాలి. వినియోగదారుల డబ్బుతో నడిచే కంపెనీ వినియోగదారుడి నష్టంలో కూడా భాగం పంచుకోవడం సమంజసం!

జ) డిస్కం యొక్క సరఫరా లోపమునకు నష్ట పరిహారమునకై గౌరవ కమీషన్ వారి రెగ్యులేషన్ (2/2017) ఉన్నది.

5) విద్యుత్ ఆదాచేసే దీపములు, ఫ్యాన్లు, నీటి మోటార్లు తదితర పరికరములు అందించుటకు మీరు ఏంచర్యలు తీసుకొన్నారు? వినియోగదారుల సౌలభ్యం మరియు విద్యుత్ పొదుపు కొరకు మీరు ఎన్నో జిల్లాకు కనీసం 4 (లేదా) 5 చొ॥న సూపర్ మార్కెట్లులాగా విద్యుత్ ఆదా చేసే పరికరాలు విక్రయించవచ్చు. ఆఫీసుకార్యాలయాలు చాలా పెద్ద పెద్దవి ఉన్నవి కనుక అక్కడ మార్కెట్టు సౌకర్యం కల్పించవచ్చు. తద్వారా ఉపాధి కల్పన మరియు విద్యుత్ ఆదా పరికరములు వినియోగదారులకు సులభంగా అందివస్తవి.

జ) ఎపిసీడ్‌కో వారి సహకారముతో తిరుపతి పట్టణములో గృహ వినియోగదారులకు స్టార్ రేటెడ్ బిఎల్‌డిసి ఫ్యాన్‌లు, 1.5 టన్ స్ప్లిట్ ఎ.సి.లు అమ్ముటకు పైలట్ ప్రాజెక్ట్ చేపట్టు యోచనలో ఉన్నది. సూపర్ మార్కెట్‌లలో విద్యుత్ ఆదా పరికరాలు విక్రయించుట డిస్కం పరిధిలో లేని అంశము.

6) రాష్ట్రంలో దాదాపు కోటి సర్వీసులున్నప్పుడు వాటి సమస్యలు కూడా అంతే మోతాదులో వుంటవి. జిల్లా కేంద్రములలో "స్పందన" కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు, కనీసం మీరు నెలలో ఒక రోజైనా స్పందన కార్యక్రమాలు పెట్టి సమస్యల్ని పరిష్కరించడానికి పూనుకోవాలని మనవి.

ఇప్పటికే సి.జి.ఆర్.ఎఫ్. స్పందన కార్పొరేట్ కార్యాలయంలో ఉన్నదని చెప్పవద్దు. ఇంకనూ విస్తృతంగా దానిని వినియోగదారుల చెంతకు తీసుక రావాల్సిన అవసరం కలదు. ఈ విషయంపై మీరు దృష్టిని సాధించగలరని మనవి.

జ) వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు టోల్‌ఫ్రీ సంఖ్య 1912 ఉన్నది. వినియోగదారుల సమస్యల పరిష్కారమునకై సబ్‌స్టేషన్ స్థాయి కమీటీ సమావేశములు జరుగుచున్నవి.

7) ఎక్కడైనా వినియోగదారులు ఎక్కువ మంది ఉన్నచోట వ్యాపారస్తుడు పరుగెత్తి తన విక్రయ కేంద్రాన్ని నెలకొల్పుతాడు. ప్రస్తుతం టమోటాలు, ఉల్లిగడ్డలు, తెల్లపాయలు ఇలా నిత్యావసర వస్తువులు బండ్ల మీద తెచ్చి విక్రయించడం జరుగుతున్నది. మరి లెక్కకు మించి అపార్ట్‌మెంట్లు సంస్కృతి ఏర్పడుతూ, ఒక్కో అపార్ట్‌మెంటు 20 లేదా 30 లేదా 40 లేదా 50 లేదా 100 ఇండ్లు ఏర్పడి ఒకే చోట అన్ని సర్వీసులు వారు (వినియోగదారులు) కోరుతూ సంస్థకు ఒక్కచోట నుండే నెలకు లక్షల రూపాయల కరెంటు బిల్లులు చెల్లింపు సాధ్యమౌతున్నప్పుడు వారికి సదుపాయములు కల్పించడం మాని ట్రాన్స్‌ఫార్మర్‌లు పెట్టుకొమ్మని మీరలా వారివద్ద లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టడం సమంజసంకాదు.

గుమికూడిన వినియోగదారుల వలన సంస్థకు ఎన్నో ప్రయోజనాలు కల్గుతున్నప్పుడు వారికి సహకరిస్తూ ట్రాన్స్‌ఫార్మర్‌ల పెడితే మరింత వినియోగం పెరిగి బిల్లులు జమ అవుతాయి అన్న విషయం మీ దృష్టికి వినయంగా తెస్తున్నాను.

జ) డిస్కంలు అపార్ట్‌మెంట్‌లకు సరఫరా చేయుటకు అయ్యే ఖర్చు యొక్క రికవరీ కోసము ట్రాన్స్‌ఫార్మర్‌ల ఖర్చును రెగ్యులేషన్ ప్రకారము విధించబడును.

8) మొబైల్ చెల్లింపుల ప్రోత్సాహం కూడా కొరవడుతుంది. మొబైల్‌లో డిస్‌ప్లే చేయడంలో ఎన్ని యూనిట్లు అనే విషయం కూడా చేర్చడం వలన వినియోగదారుడు సమాచారాన్ని తెలుసుకోగలుగుతాడు. సమయం ఆదా అవుతుంది. చెల్లింపు సులభమౌతుంది. కనుక 'కరెంటు బిల్లును' మొబైల్‌లో డిస్‌ప్లే చేయడానికి వీలు అవుతుందేమో పరిశీలన చేయగలరని సలహా సూచన ఇస్తున్నాను.

జ) అన్ని యుపిఐ ప్లాట్‌ఫామ్‌లు అనగా ఫోన్‌పే, జిపే, అమెజాన్ పే, పేటిఎమ్, ఎపిఎస్‌పిడిసిఎల్ మొబైల్ ఆప్, ఎపిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైటు, బిల్ డెస్క్ గేట్‌వే ద్వారా చెల్లిపుల సదుపాయం కలదు. ఎపిఎస్‌పిడిసిఎల్ వాట్సాప్ నెంబరు 9133331912 సంఖ్యలో సర్వీసు సంఖ్యను 'hi' తరువాత ఎంటర్ చేసినచో వినియోగ యూనిట్‌లు తెలుసుకోవచ్చును. ఎపిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైటు నందలి వ్యూబిల్ ద్వారా వినియోగ యూనిట్‌లు తెలుసుకోవచ్చును. మొబైల్‌లో బిల్లును ప్రదర్శించుట అను సలహాను పరిశీలించడం జరుగుతుంది.

9) చాలా వరకు పట్టణాలలో కరెంటు ఫోళ్ల వలన, తీగల వలన, అస్తవ్యస్తంగా వ్రేలాడే ఆ తీగలు అపార్ట్మెంట్లకు 2 లేదా 3 అంతస్తు కలిగిన భవనాలకు ప్రమాదభరితంగా తయారవుతుంటాయి. కనుక భూగర్భ లేదా కేబుల్ ద్వారా సరఫరాలకు శ్రీకారం చుడితే వినియోగదారులకెంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రజల్లో ప్రమాదం జరిగే సంఘటనలు చాలా తక్కువ అవుతాయి. ఆదిశలో కొన్ని పట్టణాలను సూత్రప్రాయంగా తీసుకొని కేబుల్ ద్వారా కరెంటు సరఫరా చేయకోరుతున్నాను.

జ) భూగర్భ కేబుల్ ద్వారా సరఫరా ఖర్చు ఎక్కువ. అందువలన ఆచరణ సాధ్యత తక్కువ.

10) 'సోలార్' ద్వారా విద్యుత్ ఉత్పత్తి వినియోగంపై మరింత దృష్టి సారించాలి. ప్రతి సంవత్సరం కొత్త ఇండ్ల నిర్మాణాలు లక్షలలో జరుగుతున్నవి కనుక "పై కప్పు భాగమున ప్యానెల్" ఏర్పాటుపై వారికి సరైన అవగాహన, ఆర్థిక సహకారము, సబ్సిడీల రూపంలో, నెలవారీ చెల్లింపుల రీతిలో ఇలా ప్రోత్సహిస్తే చాలా వరకు విద్యుత్ ఉత్పత్తి పెంచుకొంటూ కొరతను అధికమించవచ్చు.

ఈ విషయంలో ప్రతి మండల కేంద్రములలో అవగాహన విద్యుత్ సంస్థ వారు యుద్ధ ప్రాతిపదికన చేయగలిగితే క్రొత్తగా నిర్మిస్తున్న భవన యజమానులు ఈ సౌలభ్యాన్ని అందుకోగలరు.

జ) సలహా పరిశీలింపబడుతుంది.

11) " 29-1-2024, 30-1-2024, 31-1-2024 తేదీలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాలలో పాల్గొనగలరు" అని ప్రకటనలో తెలిచేసియున్నారు

బహిరంగ విచారణలో పాల్గొంటున్న అభ్యంతరదారులు బట్టి మరియు వారి స్పందనలను అనుసరించి రోజువారి షెడ్యూల్‌లో మార్పులు చేయబడును మరియు అవసరాన్ని బట్టి 01-02-2024న కూడా బహిరంగ విచారణ చేపట్టడం జరుగుతుంది.

బహిరంగ విచారణలో వీడియో సమావేశం ద్వారా పాల్గొను ఆసక్తిగల సభ్యులు తమ ఉద్దేశ్యాన్ని ముందస్తుగా డిస్కంకు తెలియచేస్తూ కమీషన్‌కు నకలు సమర్పించవలెను.

ఈ పత్రికా ప్రకటన చాలా బాగుంది. అయితే మా అభ్యంతరం " బహిరంగ విచారణ" అనే పదం సమావేశపు గదిలో వీడియో ముందు జరగడం సమంజసం కాదు. బహిరంగంగా జరగాల్సిన విషయం బహిరంగ సభలు, సమావేశాలు రూపంలో జరగాలి, లోతైన చర్చలు, భావప్రకటనా స్వేచ్ఛ కలిగి బహిరంగంగా డిస్కం గురించి, సంస్థ గురించి అవగాహనతో

మాట్లాడాలి. వినియోగదారుల సలహాలు, అభ్యంతరాలు నమోదు చేసుకోవాలి. అధికారుల సమాదానాలు, భవిష్యత్ ప్రణాళికలు తెలుపబడాలి.

కనుక వీడియో సమావేశం కాకుండా "బహిరంగ సమావేశం" ఏర్పాటు చేయవలెనని మరీ మరీ విన్నవించుకొనుచున్నాను.

జ) గౌరవ కమీషన్ పరిధిలోని అంశము.

12) ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయమునకు అభ్యంతర ప్రతిని నింపిన ఋజువును జతపర్చడమైనది. అభ్యంతరములు వ్యక్తీకరించడానికి బహిరంగ విచారణ / వీడియో సమావేశము 29-1-2024 తేదీన పుత్తూరు డి.ఇ. కార్యాలయమున 10 నిమిషాల సమయాన్ని కేటాయించవలసింగా కోరుతున్నాను.

జ) ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్థనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్‌సి వెబ్‌సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

**1. ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు**